సమ్మక్క జాతర అడహక్ కమిటీ

కన్వీనర్ తిరుపతి, కోశాధికారి చిరంజీవిని అభినందిస్తున్న గ్రామస్తులు

ధర్మారం,ఫిబ్రవరి4:ధర్మారం శివారు శీతల చెరువు సమీప గుట్టల వద్ద నిర్వహించనున్న సమ్మక్క, సారలమ్మ జాతర ఉత్సవ అడహక్ కమిటీని ఎన్నుకున్నారు. గద్దెల వద్ద గ్రామంలోని అన్ని కుల సంఘాల ప్రతినిధులు ఆదివారంసమావేశమయ్యారు. జాతర కమిటీ కన్వీనర్‌గా వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, కోశాధికారిగా ఓరెం చిరంజీవితో పాటు 30 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. కాగా జాతర నిర్వహణకు దాతలు విరాళాలు ప్రకటించారు.గ్రామ మాజీ సర్పంచ్ దేవి పద్మ రూ.25 వేలు, మాల సంఘం రూ.30 వేలు, మున్నూరు కాపు సంఘం రూ.15 వేలు,బొల్లి రాములు, మేడవేని చిన్నయ్య చెరో రూ.10 వేలు, మరో 9 మంది చెరో రూ.5 వేలు మొత్తంగా రూ.1.40 లక్షలు జమ చేశారు.

సంఘ సేవకులకు జేసీఐ పురస్కారాలు

కోల్‌సిటీ, ఫిబ్రవరి 4: రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పలువురు సంఘ సేవకులకు జేసీఐ పురస్కారాలు వరించాయి. మంచిర్యాల జిల్లా నస్పూరులో జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ (జేసీఐ) మంచిర్యాల చాప్టర్ అధ్యక్షుడు ఆర్ముల్ల రాజు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో గోదావరిఖనికి చెందిన పలువురిని అవార్డులతో సత్కరించారు. మాజీ పోలీస్ దేవి లక్ష్మీ నర్సయ్య, దేవి రోహిత్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు మేజిక్ రాజా, తెలంగాణ మహిళా మిత్ర అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, కర్నాటి సీతక్క, బూస చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బూస ప్రదీప్-శ్రావణి, ప్రభుత్వ టీచర్ శాంతి లతతోపాటు పలువురు సంఘ సేవకులకు అవార్డులు అందజేశారు.

మంథని వాసికి సేవారత్న అవార్డు

మంథని, ఫిబ్రవరి 4: మంచిర్యాలలో జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంథని మండలం మల్లారం గ్రామానికి చెందిన పొట్ల శ్రీకాంత్‌కు సేవారత్న అవార్డు దక్కింది. ఈ సందర్భంగా శ్రీకాంత్‌ను పలువురు అభినందించారు.

చిత్రకారుడికి జాతీయ నంది పురస్కారం

ఎలిగేడు, ఫిబ్రవరి 4: ఎలిగేడుకు చెందిన చిత్రకారుడు చెల్లోజు శ్రీనివాస్‌బాబు(రూపం ఆర్ట్స్) ఆదివారం హన్మకొండలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయస్థాయి 'నంది పురస్కారం' అందుకున్నారు. ఇటీవల యువచైతన్య వెల్ఫేర్ సొసైటీ, విశ్వకర్మ సేవా ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో శ్రీనివాస్ బాబు ఎంపికయ్యాడు. శ్రీనివాస్‌బాబును గ్రామస్తులు అభినందించారు.

సామాజిక సేవకులకు పురస్కారాలు

ఓదెల, ఫిబ్రవరి 4: సామాజిక సేవలో ముందున్న పలువురికి యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ వారు జాతీయ పురస్కారాలను ఆదివారం అందజేశారు. స్వామి వివేకానంద , నేతాజీ జయంత్యుత్స వాలను పురస్కరించుకుని హన్మకొండలో జరిగిన సమావేశంలో ఓదెలకు చెందిన సదాశయ ఫౌండేషన్ సభ్యుడు క్యాతం వెంకటేశ్వర్లు, అబ్బిడిపల్లి తాజా మాజీ సర్పంచ్ ఒజ్జె కోమలత-శ్రీనివాస్‌కు అవార్డులు అందజేసి సన్మానించారు.

సాధికారత సదస్సుకు యాదవరాజు

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 4: నేపాల్ దేశ రాజధాని ఖాట్మండులో ఈ నెల 14 నుంచి 19 వరకు ఏక్తా పరిషత్ అంతర్జాతీ య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రపంచ ఆర్థిక, న్యాయ సాధికారిత సదస్సుకు గోదావరిఖనికి చెందిన ఎన్‌వైపీ రాష్ట్ర అధ్యక్షుడు కే యాదవరాజు హాజరు కానున్నట్లు సదస్సు ప్రోగ్రాం కన్వీనర్ కే తేజశ్రీ తెలిపారు. .

జాతీయ యోగాలో మల్లేశం ప్రతిభ

ధర్మారం,ఫిబ్రవరి4: బెల్లంపల్లిలో వెంకటస్వామి స్మారక ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి యోగా పోటీలు -2024లో నంది మేడారం గ్రామానికి చెందిన చెనెల్లి మల్లేశం ప్రతిభ చూపి బంగారు పతకం సాధించాడు. ఆదివారం నిర్వాహకులు ఆయనకు పతకాన్ని అందించారు. మల్లేశంను శ్రీకృష్ణ అష్టాంగ యోగా గురువు కళింగరాజు, తోటి యోగాసభ్యులు ఎలగందుల అశోక్ కవిత, మామిడి శెట్టి శ్రీనివాస్ భాగ్య,మల్యాల సత్యనారాయణ,ఎండీ సలీం, సురేందర్ అభినందించారు.

ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులతో కిక్కిరిసిన క్యూలైన్లు

మల్లన్న క్షేత్రం.. భక్త జన శోభితం

స్వామి వారికి పట్నాలు వేస్తున్న భక్తులు

ఓదెల, ఫిబ్రవరి 4: ఓదెల మల్లికార్జున స్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. సమ్మక్క జాతర సమీపిస్తుండడంతో మల్లన్న ఆలయానికి భక్తులు పోటెత్తున్నారు. ఆదివారం తెల్లవారుజాము వరకే వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి చేరుకున్నారు. స్వామివారి సన్నిధిలో పట్నాలు వేసి బోనం వండి నైవేద్యంగా సమర్పించి మొక్కులు అప్పజెప్పారు. ఇంటిల్లిపాది సల్లంగా ఉండేలా చూడాలని స్వామి వారిని వేడుకున్నారు.

జ్యోతినగర్ : పతకాలు సాధించిన క్రీడాకారులు

మంథని : పతకాలు సాధించిన క్రీడాకారులు

కరాటే పోటీల్లో జిల్లాకు పతకాలు

జ్యోతినగర్, ఫిబ్రవరి 4: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని ఆర్యవైశ్యభవన్‌లో వెంకటస్వామి(కాకా) స్మారకార్థం నిర్వహించిన కరాటే పోటీల్లో రామగుండంకు చెందిన జపాన్ షిటోరియా కరాటే అకాడమీ విద్యార్థులు పతకాలు సాధించారు. ఎం ముక్తిశ్రీ, కార్తికేయన్, కార్తిక్, డీ వర్షిణి, లక్ష్మీప్రియ, డీ సాత్విక్, బీ శ్రీయన్, బీ జితేష్, అంకూర్ త్రివేది, వాస్య, ఎల్ హర్షిత్‌రెడ్డి, సుదీష్, రిషి వరుణ్, టీ సాత్విక్, సాయి సహస్రజిత్, శివకృష్ణ, వివేకానంద, టీ సహస్ర పతకాలు సాధించారు. బెల్లంపల్లి, చెన్నూర్ ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, వివేక్‌లు విజేతలకు బహుమతులు అందజేశారు. కోచ్ శ్రీనివాస్‌ను జపాన్ షిటోరియా కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్, సెక్రటరీ, ఎం రమేష్, సీనియర్ ఇన్స్ట్రక్టర్స్‌ను అభినందించారు.

మంథని, ఫిబ్రవరి 4: కరీంనగర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో మంథని షోటోఖాన్ అకాడమీ క్రీడాకారులు పతకాలు సాధించినట్లు ఇన్‌స్ట్రక్టర్ కొంద్ర నాగరాజు తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులు బీర ఆదిత్యతేజ బ్లాక్ బెల్ట్ కటా విభాగంలో గోల్డ్ మెడల్, కుమితేలో సిల్వర్, శ్రీరాజ్ గోల్డ్ మెడల్, కటాస్ విభాగంలో వడ్లకొండ శ్రీనిత, హాసిని, సహస్ర, శాండిత్య, నిక్షేప్ సాయి సిల్వర్ మెడల్స్ సాధించారు. ఐశ్వర్య, శివకాశి బ్రాంజ్ మెడల్స్ సాధించారు. విద్యార్థులను మంథని షోటోఖాన్ కరాటే జోనల్ ఇన్‌స్ట్రక్టర్ నూకల బానయ్య అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పాలకుర్తి, ఫిబ్రవరి4: పాలకుర్తి మండలం గన్‌శ్యాందాస్‌నగర్‌కు చెందిన యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ తెలిపారు. పాఠశాలకు చెందిన కే అనిల్‌కుమార్, నోమన్‌అహ్మద్, అబ్దుల్‌నబీల్ జిల్లాస్థాయిలో చెకుముఖి సైన్స్ టాలెంట్ పోటీల్లో విజయం సాధించి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. గడిచిన నాలుగు సంవత్సరాలుగా యూనివర్సల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన యూనివర్సల్ విద్యార్థులు

ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 4: పెద్దపల్లి జిల్లాలోని ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. ఆదివారం స్థానిక నందన గార్డెన్స్‌లో నిర్వహించిన ఫొటో గ్రాఫర్ల మేళాకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఫొటో భవన్ నిర్మాణానికి రూ. 10లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేళాలో కుటుంబ పరివార్ కార్డులను అందజేశారు. కెనాన్, భూపాల్ కెమెరాల్లోని టెక్నాలజీపై అవగాహన కల్పించారు. అనంతరం ఫొటో మోడల్ షూట్ నిర్వహించారు. ఇక్కడ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, ఫొటో టెక్ చీఫ్ అభిమన్యు రెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్‌కుమార్, కోశాధికారి వనపర్తి శ్రీనివాస్, ఫొటో టెక్ టీం సభ్యులు ఓంప్రకాశ్, మధు ఉన్నారు.

కలిసిపనిచేద్దాం.. అభివృద్ధి సాధిద్దాం

పాలకుర్తి, ఫిబ్రవరి4: బసంత్‌నగర్ కేశోరాం స్పోర్ట్స్‌క్లబ్‌లో ఆదివారం మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌రాజ్‌ఠాకూర్, ఇటీవల పదవీ కాలం పూర్తి చేసుకున్న సర్పంచ్‌లను సన్మానించారు. పాత్రికేయులు రాజకీయ పార్టీలకు అతీతంగా ఐకమత్యంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ పేర్కొన్నారు. ఐకమత్యంగా, అవినీతి లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ముక్కెరరాజకుమారిశ్రీనివాస్, సూర సమ్మయ్య, మల్కచంద్రకళరామస్వామి, బదావత్ రాజునాయక్, దుర్గం జగన్, షేర్ల లక్ష్మీపతి, మల్లెత్తుల శ్రీనివాస్, గొంద్ర చందర్, పల్లె అశోక్, గంధం ఆంజనేయులు, ఆడెపు శ్రీనివాస్, కొప్పుపుష్పలతరాజేశం, చింతికింది నర్సమ్మసత్యనారాయణ, పున్నం శారదసాగర్, పాత్రికేయులు కొంకటి రవీందర్, గొర్రె తిరుపతి, సీపెల్లిరాజేశం, మాదాసుశ్రీనివాస్, మహేందర్, విష్ణు, శంకర్, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 4: సహృదయ ఫౌండేషన్ సహకారంతో నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే నివాసంలో 10 మంది డయాలసిస్ పేషంట్లకు బియ్యం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ 25కిలోల చొప్పున 10 మందికి బియ్యం బస్తాలు అందజేశారు. ఇక్కడ ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్, నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పల్లెర్ల రమేశ్‌గౌడ్, నాయకులు చుక్కల శ్రీనివాస్, కార్పొరేటర్లు మహంకాళిస్వామి, ఉండి ముస్తఫా, గట్ల రమేష్, రాజిరెడ్డి, తదితరులు ఉన్నారు.

గుర్తింపు పత్రం ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటి?

గోదావరిఖని, ఫిబ్రవరి 4: సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగిన నెల దాటినా ఏఐటీయూసీకి గుర్తింపు పత్రం ఇవ్వకుండా యాజమాన్యం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, రంగు శ్రీనివాస్ ఆరోపించారు. వెంటనే గుర్తింపు పత్రం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. నిరుద్యోగులు సింగరేణిలో క్లర్కులు, కెమిస్టులు, ఇతర ఉద్యోగ నియామకాల్లో ఎంపిక చేసి ఒక రోజు డ్యూటీ చేసిన తర్వాత ఆర్డర్ కాపీ వాపసు తీసుకొన్న యాజమాన్యం ఇంతవరకు ఇవ్వకపోవడంపై ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నియామక పత్రాలు ఇవ్వడంలో ఆలస్యం ఎందుకు జరుగుతుందో ఆరాతీస్తే సుమారు 600పై చిలుకు ఉద్యోగాలు ప్రభుత్వంతో ఇప్పించాలని యాజమాన్యం ప్రయత్నం చేస్తుందని తెలిసిందనీ, ఇది సరైన విధానం కాదన్నారు. సింగరేణిలో మళ్లీ రాజకీయ జోక్యం పెరిగిపోతుందని ఆరోపించారు. గుర్తింపు సంఘంగా గెలిచిందని కార్మిక సంక్షేమం కోసం, సంస్థ పరిరక్షణ కోసమని కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం ఇబ్బందులు పెడితే గుర్తింపు సంఘంగా చూస్తూ ఊరుకోమని ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు వెంకటరెడ్డి, మిట్ట శంకర్, సోహెల్, చక్రపాణి మానాల శ్రీనివాస్, పర్లపల్లి రామస్వామి, రామకృష్ణ రావు, గొడిశెల నరేశ్, తిరుపతి నగేశ్,

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అ'పూర్వ' కలయిక

సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

రామగిరి, ఫిబ్రవరి 4: సెంటినరీకాలనీలోని ప్రగతి ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 1999-2000 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మళ్లీ ఒకే వేదికపై చేరడంతో ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అబ్బు, కేశవరెడ్డి, డైరెక్టర్ మిర్యాల రాజిరెడ్డి, నాగరాజు, కుమారి, దేవేందర్ రెడ్డి తదితరులున్నారు.

అనాథాశ్రమానికి సాయం

కోల్‌సిటీ, ఫిబ్రవరి 4: గోదావరిఖని సీతానగర్‌కు చెందిన వసం వెంకటేశ్ తల్లి లక్ష్మి వర్ధంతి సందర్భంగా స్థానిక గాంధీనగర్‌లోని ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ ఆశ్రమానికి రూ. 20వేల విలువైన సాయం అందించాడు. పిల్లలకు ఒకరోజు అన్నదానం చేశాడు.అనాథలను చేరదీసి వారిని ప్రయోజకులు చేస్తున్న ఆశ్రమ నిర్వాహకుడు రాజయ్యను సన్మానించి అభినందించారు. కుటుంబ సభ్యులు వసం శారద, ధీరజ్, రాజేశం, బంధుమిత్రులు పాల్గొన్నారు.

పాము కాటు బాధితురాలికి ఆర్థిక సాయం

రామగిరి, ఫిబ్రవరి 4: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య యాదవ్ అవగాహన సదస్సు నిర్వహించారు. కల్వచర్ల గ్రామానికి చెందిన సులిగే లక్ష్మి తన పొలంలో పాము కాటుకు గురి కాగా, చికిత్స కోసం రూ.5లక్షలు ఖర్చు అయ్యాయి. మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి క్లబ్ దృష్టికి తీసుకువెళ్లగానే సభ్యులు రూ.5వేలు అందించారు. కార్యక్రమంలో గడ్డం శ్రావణ్, బెల్లం శ్రీనివాస్, మారుతి, కళాధర్, తీగల శ్రీధర్, సురేశ్ పాల్గొన్నారు.

నేత్ర, అవయవదానంపై మహిళలకు అవగాహన

కోల్‌సిటీ, ఫిబ్రవరి 4: సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవదానంపై మహిళలకు అవగాహన కల్పించారు. గోదావరిఖని జీఎం కాలనీలో ఆదివారం ఫౌండేషన్ కార్య నిర్వాహక కార్యదర్శి శశికళ నేత్ర, అవయవదానంపై అపోహలు వీడాలని సూచించారు. అనంతరం మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. మగువ అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్మీవాణి ఉన్నారు.

కారు ఢీ కొని ఒకరి మృతి

మంథని రూరల్, ఫిబ్రవరి 4: మంథని- గోధావరిఖని ప్రధాన రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. కన్నాల గ్రామానికి చెందిన ఉడుత చంద్రయ్య (48) తన పొలానికి నీరు పెట్టి తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న కారు చంద్రయ్య బైక్‌ను ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అప్పటికే చంద్రయ్య మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చంద్రయ్య భార్య స్వరూప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బోర్‌వెల్ ఏర్పాటుకు భూమి పూజ

ధర్మారం,జనవరి4: కటికెనపల్లి ఆర్టీసీ బస్టాప్ వద్ద బోర్‌వెల్ ఏర్పాటునకు గ్రామ ఎంపీటీసీ సూరమల్ల శ్రీనివాస్ ఆదివారం భూమి పూజ చేశారు. మండల పరిషత్ నిధులు రూ.1.50 లక్షలతో బోర్‌వెల్ ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ మాజీ సర్పంచులు కారుపాకల రాజయ్య,పాటకుల బుచ్చిరాములు ఉన్నారు.

కార్పొరేటర్ రక్తదానం

కోల్‌సిటీ, ఫిబ్రవరి 4: రామగుండం కార్పొరేషన్ 44వ డివిజన్ కార్పొరేటర్ ముస్తఫా రక్తదానం చేశారు. డివిజన్‌కు చెందిన ఓ మహిళ అనారోగ్యంతో గోదావరిఖనిలోని ఓ ప్రైవేటు దవాఖానలో చేరింది. శస్త్ర చికిత్స కోసం బీ పాజిటివ్ రక్తం అవసరం ఉండడంతో కార్పొరేటర్ ముస్తఫా స్పందించారు. ఈసందర్భంగా ఆయనను ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆ డివిజన్ ప్రజలు అభినందించారు.

దుప్పట్ల పంపిణీ

జ్యోతినగర్(రామగుండం), ఫిబ్ర వరి4: రామగుండం రైల్వే స్టేషన్ ఏరియాలోని నైట్‌షెల్టర్‌లో ఉంటున్న అనాథలకు ఆదివారం దుప్పట్ల పంపి ణీ చేశారు. 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ అనాథలతో పాటు స్థానికంగా పనిచేస్తున్న పేదలకు దుప్పట్లు అంద జేశారు. ఇక్కడ నైట్‌షెల్టర్ నిర్వాహ కుడు వెంకటయ్య, స్థానికులు షేక్ ఇంతియాజ్, గౌస్, ఉన్నారు.

కుక్కల దాడిలో 10 మేక పిల్లలు మృతి

మంథని, ఫిబ్రవరి 4: బోయినిపేటలోని గొల్లగూడెంలో కుక్కల దాడిలో 10 మేక పిల్లలు మృతి చెం దాయి. ఆర్కె రాజయ్యకు చెందిన 10 మేక పిల్లలను తన ఇంటి సమీ పంలో ఉంచి మేకలను మేపేందుకు వెళ్లగా మేక పిల్లలపై కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో 5 మేక పిల్లలు, 5 గొర్రె పిల్లలు చని పోయినట్లు బాధి తుడు రాజయ్య తెలిపారు. గొల్ల గూ డెంలో పశువులు, కోళ్లు, మేకలు, మ నుషులపై కుక్కలు నిత్యం దాడి చేస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

నేడు వేలం పాట

జూలపల్లి, ఫిబ్రవరి 4 : మండలంలోని అబ్బాపూర్‌లోని పోశమ్మ గుట్టల వద్ద నిర్వహించనున్న సమ్మక్క జాతర వేలం యాదవ సంఘం భవనంలో సోమవారం ఏర్పాటు చేస్తున్నట్లు జాతర కమిటీ చైర్మన్ పసునూటి శ్రీనివాస్ తెలిపారు. కొబ్బరి ముక్కలు, తలనీలాలు, బెల్లం కొనుగోళ్లు, కొబ్బరికాయలు, ఇతర విక్రయ దుకాణాలకు వేలం వేస్తున్నట్లు వెల్లడించారు. వ్యాపారు లు వేలంలో పాల్గొనాలని సూచించారు.

టికెట్ కొట్టండి..బస్సు ఆపండి

- ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఓ మహిళ ఆగ్రహం
- సోషల్ మీడియాలో వీడియో వైరల్

ధర్మారం,ఫిబ్రవరి4: 'నేను పొద్దుగాల నుంచి బస్‌స్టేజీ దగ్గర నిలబడి ఉన్న..బస్సులు పోతున్నయ్..కానీ చెయ్యి అడ్డంపెట్టిన ఆపడంలేదు..ఇదే పద్ధతి..ఉచిత పయాణమని అవమానిస్తే ఏట్లా..అవసరమైతే టికెట్ గొట్టండి' అంటూ ఓ మహిళ ఆర్టీసీ సిబ్బంది తీరుపై మండిపడ్డది. కంట్రోలర్ ఆఫీసుకు చేరుకొని ఆర్టీసీ అధికారుల తీరుపై విరుచుకుపడ్డది. కటికెనపల్లికి చెందిన రజిత మందమర్రికి వెళ్లడానికి ఉదయం 7 గంటలకు గ్రామంలోని స్టేజి వద్దకు వచ్చి నిలబడింది. బస్సు రావడంతో చెయ్యి అడ్డంపెట్టి ఆపమన్నది. కానీ డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోవడంతో ఆగ్రహంతో ధర్మారం బస్టాండ్‌కు చేరుకున్నది. అక్కడ ఎవరూలేకపోవడంతో నిరసన తెలిపింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడిన విషయాన్ని కొందరు రికార్డు చేసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్‌గా మారింది.. ఆమె మాటల్లోనే...తాను మందమర్రికి వెళ్తానని మా ఊరి స్టేజికి వచ్చి నిలబడి ఆపిన. కానీ డ్రైవర్ ఆపకుండా దంచుకుని ధర్మారం వచ్చిండు. నేను పైసల్ లేక రాలేదని ఆమె చేతిలోని రూ.500 నోట్ చూపిస్తూ చెప్పింది. అవసరం అనుకుంటే టికెట్ తీసుకోండి. నా ఆధార్ కార్డుతో ఏమి పని ఆమె ప్రశ్నించింది. ఉచితమని చెప్పి బస్సును మహిళనని చూసి ఎందుకు ఆపరని ఆమె నిలదీసింది. బస్సు ఆపకుండా వెళ్లిన వివరాలు కంట్రోలర్ దగ్గర తెలుసుకుని అధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆమె ధైర్యంగా చెప్ప సాగింది.రజిత నిరసనకు బస్టాండ్‌లో ఉన్న మరికొంత మంది మహిళలు గళం విప్పి ఆర్టీసీ బస్సుల తీరుపై మండిపడ్డారు.

బీఆర్‌ఎస్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

జూలపల్లి, ఫిబ్రవరి 4: పెద్దపల్లిలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో సోమవారం మధ్యాహ్నం నిర్వహించనున్న బీఆర్‌ఎస్ అసెంబ్లీ నియోజకవర్గస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఆమె మాట్లాడారు. పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ఆర్బీఎస్ కమిటీ సభ్యులు, ఏఎంసీ, విండో చైర్మన్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు హాజరుకావాలని కోరారు. వైస్ ఎంపీపీ మొగురం రమేష్, ఎంపీటీసీలు తమ్మడవేని మల్లే శం, కత్తెర్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కరెడ్డి, తొగరు శ్రీనివాస్, నాడెం మల్లారెడ్డి ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ముత్తారం, ఫిబ్రవరి4: ఓడెడ్‌కు చెందిన కట్కూరి రాంరెడ్డి ఇటీ వల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శిం చారు. ఆయన మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

విజ్ఞానయాత్రకు కటికెనపల్లి స్కూల్ విద్యార్థులు

ధర్మారం,ఫిబ్రవరి4: కటికెనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆదివారం విజ్ఞాన,విహారయాత్రకు వెళ్లారు. వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని రామప్ప గుడి, లక్నవరం కేబుల్ బ్రిడ్జి, జ్ఞాన సరస్వతీ ఆలయం, ఓరుగల్లు కోట, భద్రకాళి టెంపుల్, వెయ్యిస్తంభాల గుడులను సందర్శించి ఆయా ప్రాంతాల విశిష్టతను తెలుసుకున్నారు. హెచ్‌ఎం ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నూతి మల్లన్న, నిమ్మల రేవతి, విద్యావలంటీర్ పొన్నం సంధ్య ఉన్నారు.

అడ్వైజరీ కమిటి సభ్యుడిగా అన్వేశ్

సుల్తానాబాద్‌రూరల్,ఫిబ్రవరి4:మండలంలోని రెబ్బల్ దేవుపల్లికి చెందిన ఉషణ అన్వేశ్ యాదవ్ నెహ్రూ యువ కేంద్ర సంఘటన (ఎన్‌వైకేఎస్) జగిత్యాల జిల్లా అడ్వైజరీ కమిటీ సభ్యునిగా నియామకమయ్యారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్, నాయకులకు అన్వేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

బార్ అసోసియేషన్ అడ్‌హక్ కమిటీ

నార అశోక్ రెడ్డి

ఆకారి రాజేశం

బొట్ల లక్ష్మీ నర్సయ్య

ధర్మారం,ఫిబ్రవరి4: నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ అడ్‌హక్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కోర్టు పరిధిలోని అడ్వకేట్లు సీనియర్ అడ్వకేట్ గాగిరెడ్డి మల్లారెడ్డి అధ్వర్యంలో సమావేశమై కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నార అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆకారి రాజేశం,ఉపాధ్యక్షులుగా బొట్ల లక్ష్మీ నర్సయ్య, జాయింట్ సెక్రటరీగా నూనె సత్యనారాయణ, సీనియర్ ఈసీ మెంబర్లుగా గడ్డం లింగారెడ్డి, ఈదుల ప్రదీప్‌రెడ్డి, జూనియర్ ఈసీ మెంబర్లుగా బొడ్ల గణేశ్, ఉద్దండ నవీన్ కుమార్‌ను ఎన్నుకున్నారు. ఇక్కడ అడ్వకేట్లు సొల్లు సత్యం,ఎంపెల్లి ప్రకాశ్,ఆల్క వినోద్ కుమార్, రామడుగ రాజేశ్, గూడ జితేందర్‌రెడ్డి, బీసవేని మల్లేశ్వరి, పురాణం సందీప్ కుమార్, భీమారపు సంపత్ కుమార్, బల్ల సరిత, కొమ్ము రాంబాబు ఉన్నారు.

బతకాలంటే జై శ్రీరాం అనాల్సిందేనా?

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 4: దేశ ప్రజలు స్వేచ్ఛగా బతకాలంటే జై శ్రీరాం అనాల్సిన దుస్థితికి బీజేపీ తీసుకువచ్చిందని పెద్దపల్లి జిల్లా కార్మిక జేఏసీ నేత కడారి సునీల్ విమర్శించారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. మోదీ పాలనలో కార్మికలోకానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను పెట్టుబడిదారులకు కట్టబెట్టిందని ఆరోపించారు. కేంద్ర సర్కారు కార్మిక ,రైతు, ఉద్యోగ వ్యతిరేక విధనాలకు నిరసనగా ఫిబ్రవరి 16న చేపట్టనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ నాయకులు ఎరవెల్లి ముత్యంరావు, కే. విశ్వనాథ్, వేల్పుల కుమారస్వామి, సతీశ్, భీమన్న, తోకల రమేశ్, సత్యనారాయణ రెడ్డి, మంతంగి రాయమల్లు, కంది చంద్రయ్య ఉన్నారు.

ప్రశాంతంగా సీవోఈ ఎంట్రెన్స్

ధర్మారం,ఫిబ్రవరి4: 2024-25 విద్యా సంవత్సరంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ)లో ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశానికి గాను ఆదివారం నందిమేడారం, మల్లాపూర్‌లో ని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల విద్యాలయాలలో ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించారు. మేడారం గురుకులంలో 484 మంది విద్యార్థులకు గాను 459 మంది, మల్లాపూర్‌లో 480 మంది విద్యార్థులకు గాను 456 మంది హాజరయ్యారు.

ముగిసిన సుందరకాండ పారాయణం

మంథని, ఫిబ్రవరి 4: బోయినిపేటలోని శ్రీబలవీర హనుమాన్ ఆలయం లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న సుందరకాండ పారాయణం ఆదివారం ముగిసింది. తొలి రోజు వేద పండితులు నల్లగొండ మదన గోపాల్‌శర్మ, దుద్దిళ్ల మారుతిశర్మ ఆధ్వర్యంలో వొజ్జల గణేశ్, మారుపాక ప్రశాంత్‌శర్మ, దుద్దిళ్ల సంతోష్ శర్మ పూజలు ప్రారంభించారు. సుందరకాండ పారాయణం తో పాటు పలు పూజలు చేశారు. స్వామివారిని సుందరం అలంకరించగా భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు.